ఆంధ్ర ప్రదేశ్ రాజ పత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

PART-I EXTRAORDINARY
PUBLISHED BY AUTHORITY

No. 568] HYDERABAD, MONDAY, OCTOBER 1, 2007.

## NOTIFICATIONS BY GOVERNMENT

—x—

### LABOUR, EMPLOYMENT, TRAINING & FACTORIES DEPARTMENT

(LAB.II)

REVISION OF MINIMUM RATES OF WAGES IN THE EMPLOYMENT IN "CONSTRUCTION OR MAINTENANCE OF ROADS AND BUILDING OPERATIONS" IN PART-I OF THE SCHEDULE OF MINIMUM WAGES ACT, 1948 - FINAL NOTIFICATION.

*[G.O. Ms.No. 85, Labour, Employment, Training & Factories (LAB.II), 22nd September, 2007.]*

FINAL NOTIFICATION

In exercise of the powers conferred by sub-section (1) of Section 3 and sub-section (2) of Section 5 of the Minimum Wages Act, 1948 (Central Act 11 of 1948) and of all other powers hereunto enabling and after having consulted with the State Minimum Wages Advisory Board, the Governor of Andhra Pradesh hereby revises the minimum rates of wages which shall consist of basic wage as specified in column (3) of the Schedule appended to this notification as payable to each category of employees specified in the corresponding entry in column (2) thereof and employed in the employment in "Construction or Maintenance of Roads and Building Operations" included in Part-I of the Schedule the Minimum Wages Act, 1948 in the State of Andhra Pradesh as the same having been previously published in the Andhra Pradesh Gazette No. 643, Part-I, Extraordinary, dated 15th November, 2006 vide G.O.Rt.No. 2148, Labour, Employment, Training and Factories (Lab.II) Department, dated 18th October 2006 as required by clause (b) of sub-section (1) of Section 5 of the said Act.

2. The minimum rates of wages so fixed shall come into force with effect from the date of publication of this notification in the Andhra Pradesh Gazette.

## SCHEDULE

### NAME OF THE SCHEDULED EMPLOYMENT: CONSTRUCTION OR MAINTENANCE OF ROADS AND BUILDING OPERATIONS

| Sl. No. | Name of Category | Basic wage fixed. |
|---|---|---|
| (1) | (2) | (3) |
| I. | EMPLOYMENT IN BUILDING OPERATIONS | Rs. |
| 1. | **SKILLED** | |
| | 1st Class Mason, 1st Class Carpenter, 1st Class Painter, Mechanic, Stone Dresser, Piper, Fitter, Plumber, Tile Turner, Mason or Carpenter, Maistry, Stone Cutter, Welder, Electrician (Licenced Maistry or Works Maistry), Machinist, Supervisor. | 4938.00 |
| 2. | **SEMI - SKILLED** | |
| | 2nd Class Mason, 2nd Class Carpenter or Assistant Carpenter, 2nd Class Black Smith, 2nd Class Painter, Fitter for bending Bars for Reinforcement, Tinker, Sawer, Glassier, Brick Moulder, Pot tile turner, Brick and Lime Kilnman, Assistant Fitter. | 4102.00 |
| 3. | **UN-SKILLED** | |
| | Mazdoor, Gang Mazdoor, Tachar, Mukkadam, Peon, Sweeper, Bhistha, Scavenger, Watchman, Security Guard. | 3370.00 |
| 4. | **OTHERS** | |
| | Clerks, Store-keeper, Muster Clerk, Typist, Steno, Accountant, Computer Operator | 4302.00 |
| 5. | **CART MAN** | |
| | Double Bullock Cart/Single Bullock Cart | 3370.00 |
| II. | **EMPLOYMENT IN THE CONSTRUCTION OR IN MAINTENANCE OF ROADS** | |
| | Same rates in the Building Industry except in respect of the following categories | |
| 1 | Driver of Bulldozers and earth moving on machinery/Driver of Lorries and Road Rollers | 5138.00 |
| 2. | Tractor Drivers | 4520.00 |
| 3 | Drivers of Pump Engines and Motor Mills | 4102.00 |
| 4. | Pump and Engine Cleaner/Hammer Man/Fireman | 3370.00 |

### COST OF LIVING ALLOWANCE :

The minimum basic rates of wages fixed are linked to the Consumer Price Index Numbers for the Industrial workers at 525 points (Base Year 1982 = 100 series). The Commissioner of Labour shall notify the Cost of Living Allowance for every six months i.e., 1st April and 1st October. For this purpose, the average rise in the State Industrial Workers Consumer Price Index Numbers for half year ending December and June respectively shall be taken into account. For every rise of one point over and above 525 points, and increase of Rs. 6.40 (Rupees six and paise forty only) per point per month shall be paid as dearness allowance to all the categories covered in the Scheduled employment.

**NOTE :**

1. If any categories employed in this employment are left out they should not be paid less than the minimum rates of wages fixed in the category of the workers, being the same and similar category of work in this employment.

2. Where piece rate workers are employed, the remuneration paid to each of them for a normal working day shall not be less than minimum wages fixed for a general worker being similar work calculated on the basis of 8 hours a day.

To arrive at a daily rate, the monthly rate shall be divided by 26, which includes the rest day wages.

4. Where the nature of work is the same, no discrimination on the payment of minimum rates of wages should be made in respect of male and female workers.

5. Where any category of employee is actually in receipt of higher rate of wages than those specified above, shall continue to be paid such higher wages.

**BANWARLAL,**
*Principal Secretary to Government.*

## 1948, కనీస వేతనాల చట్టం అనుసూచి 1వ భాగంలోని "రోడ్లు, భవనాల నిర్మాణం లేదా నిర్వహణ కార్యకలాపాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు" కనీస వేతనాల రేట్ల సవరణ – తుది ప్రకటన జారీ చేయడమయింది.

*[జి.ఓ.ఎం.ఎస్. నెం. 85, కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక- II), 22 సెప్టెంబరు, 2007.]*

### తుది ప్రకటన

1948, కనీస వేతనాల చట్టం (1948లో 11వ కేంద్ర చట్టం) 3వ విభాగపు (1)వ ఉప-విభాగం, 5వ విభాగపు (2)వ ఉప-విభాగాల ద్వారా లభ్యమైన అధికారాలను, ఇందుకు వీలు కల్పించే అన్ని ఇతర అధికారాలను పురస్కరించుకొని, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలితో సంప్రదించిన తరువాత, ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఈ ప్రకటనకు జతపరచిన అనుసూచి (2)వ గడిలోని తత్సమానమైన నమోదులో నిర్దిష్టపరచిన ఉద్యోగుల ఒక్కొక్క వర్గానికి 1948, కనీస వేతనాల చట్టం అనుసూచి 1వ భాగంలో చేర్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని "రోడ్లు, భవనాల నిర్మాణం లేదా నిర్వహణ కార్యకలాపాల" ఉద్యోగాలలో నియమితులైన ఉద్యోగులకు చెల్లించదగు (3)వ గడిలో నిర్దిష్టపరచిన విధంగా మూల వేతనంతో కూడి ఉండే వేతనాల కనీస రేట్లను ఇందుమూలంగా సవరిస్తున్నారు. దీనిని సదరు చట్టంలోని 5వ విభాగం (1)వ ఉప విభాగం, (బి) ఖండంలో కోరిన విధంగా 2006, అక్టోబరు 18వ తేదీగల కార్మిక, ఉపాధికల్పన, శిక్షణ, ఫ్యాక్టరీల (కార్మిక-II) శాఖ ఆర్‌టి నెం. 2148 జి.ఓ. ద్వారా 2006, నవంబరు 1..వ తేదీగల ఆంధ్రప్రదేశ్ గెజిటు నెం. 643, అసాధారణ సంచిక, 1వ భాగంలో లోగడ ప్రచురించడమయింది.

2. ఈ విధంగా నిర్ణయించిన కనీస వేతనాల రేట్లు ఈ ప్రకటనను ఆంధ్రప్రదేశ్ గెజిటులో ప్రచురించిన తేదీనుండి అమలులోకి వస్తాయి.

### అనుసూచి

అనుసూచిత ఉద్యోగం పేరు : "రోడ్లు, భవనాల నిర్మాణం లేదా నిర్వహణ కార్యకలాపాలు".

| వరుస సంఖ్య | వర్గం పేరు | నిర్ణయించిన మూలవేతనం |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | భవన కార్యకలాపాలలో ఉద్యోగం | రూ. |
| 1. | నైపుణ్యం కలిగిన వారు : | |
| | 1వ తరగతి తాపీపని చేయు కార్మికుడు, 1వ తరగతి కార్పెంటరు, 1వ తరగతి పెయింటరు, మెకానిక్, స్టోన్ డ్రెస్సర్, పైపర్, ఫిట్టర్, ప్లంబర్, టైలు టర్నర్, తాపీ పనిచేయు కార్మికుడు లేదా కార్పెంటర్, మేస్త్రీ, స్టోన్ కట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్ (లైసెన్సు గల మేస్త్రీ, లేదా వర్క్ మేస్త్రీ) మెషినిస్ట్, సూపర్‌వైజర్. | 4938.00 |
| 2. | పాక్షిక నైపుణ్యం గలవారు : | |
| | 2వ తరగతి తాపీ పనిచేయు కార్మికుడు, 2వ తరగతి కార్పెంటరు లేదా అసిస్టెంటు కార్పెంటరు, 2వ తరగతి కమ్మరి, 2వ తరగతి పెయింటర్, సిమెంటు కాంక్రీటు పని నిమిత్తం ఇనుప చువ్వలను వంచు ఫిట్టరు, టింకర్, రంపపు పనిచేయు కార్మికుడు, గ్లేసియర్, ఇటుకలు పోతపోయు కార్మికుడు, పాట్ టైల్ టర్నర్, ఇటుక, సున్నంబట్టీ కార్మికుడు, అసిస్టెంటు ఫిటరు. | 4102.00 |
| 3. | నైపుణ్యం లేనిపనివారు : | |
| | మజ్దూరు, గ్యాంగ్ మజ్దూరు, ఛాపర్, ముక్కడం, వ్యాను, స్వీపరు, భిస్తీ, ప్యాకెంజరు, వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డు. | 3370.00 |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 4. | ఇతరులు : | |
| | క్లర్కులు, స్టోర్‌కీపరు, మస్టర్ క్లర్కు, టైపిస్టు, స్టెనో, అకౌంటెంటు, కంప్యూటరు ఆపరేటరు. | 4302.00 |
| 5. | బరువు తోలు కార్మికుడు : | |
| | రెండెడ్ల బండి/ఒంటెద్దు బండి | 3370.00 |
| II. | రోడ్ల నిర్మాణం లేదా నిర్వహణ ఉద్యోగం : | |
| | దిగువ వర్గాల వారికి సంబంధించి మినహా భవన పరిశ్రమలో అదే విధమైన రేట్లు. | |
| 1. | బుల్‌డోజర్లు, యంత్రంపై మట్టిని తరలించు డ్రయివరు/ఆపరేటరు, రోడ్డు రోలర్ల డ్రయివర్లు | 5198.00 |
| 2. | ట్రాక్టరు డ్రైవర్లు | 4620.00 |
| 3. | పంపు ఇంజన్లు, మోటారు మిల్లుల డ్రైవర్లు | 4102.00 |
| 4. | పంపు, ఇంజను క్లీనరు/హేమర్ మాన్/ఫైర్‌మాన్ | 3370.00 |

## జీవన వ్యయ భత్యం

పారిశ్రామిక కార్మికులకు 525 పాయింట్ల వద్ద (మూల సంవత్సరం 1982=100 సిరీస్) వినియోగదారుల ధరల సూచిక సంఖ్యలకు నిర్ణయించిన కనీస మూల వేతనపు రేట్లను అనుసంధించడమయింది. కార్మికశాఖ కమీషనరు జీవన వ్యయ భత్యాన్ని ప్రతి ఆరు నెలలకు అంటే ఏప్రిల్ 1వ తేదీన, అక్టోబరు 1వ తేదీన ప్రకటించాలి. ఇందుకోసం వరుసగా డిసెంబరు, జూన్ మాసాలతో అంతమయ్యే అర్ధ సంవత్సరం కోసం రాష్ట్ర పారిశ్రామిక వినియోగదారుల ధరల సూచిక సంఖ్యలలో పెరుగుదలను పరిగణనలోకి తీసుకోవాలి. 525 పాయింట్లకు పైబడిన ప్రతీ పాయింటు పెరుగుదలకు అనుసూచిత ఉద్యోగంలో వర్తించు వర్గాలన్నింటికీ కరువు భత్యంగా పాయింటుకు నెలకు రూ. 6.40 (ఆరు రూపాయల నలభై పైసలు మాత్రమే) చెల్లించాలి.

### గమనిక :

1. ఈ ఉద్యోగంలో నియమితులైన ఏవేని వర్గాలను వదిలివేసినట్లయితే వారికి ఈ ఉద్యోగంలో సమానమైన అదే విధమైన పని వర్గంగా వున్న కార్మిక వర్గానికి నిర్ణయించిన కనీస వేతనాల రేట్ల కంటే తక్కువగా చెల్లించరాదు.
2. ఛాత్రీవారి రేటు కార్మికులు నియమితులైన చోట, వారికి సాధారణ పని దినానికి గాను వారికి ఒక్కొక్కరికి చెల్లించే ప్రతిఫలం రోజుకు 8 గంటల ప్రాతిపదికపై లెక్కగట్టి అదే విధమైన పనిలో సాధారణ కార్మికునికి నిర్ణయించిన కనీస వేతనాల కంటే తక్కువ వుండరాదు.
3. దినసరి రేటును లెక్క గట్టడానికి నెలసరి రేటును, 26తో భాగించాలి. ఇందులో విశ్రాంతి దినం వేతనాలు చేరివుంటాయి.
4. పని స్వభావం ఒకటే అయినప్పుడు పురుష, మహిళా కార్మికులకు సంబంధించి, కనీస వేతనాల రేట్ల చెల్లింపులో విచక్షణ పాటించరాదు.
5. ఏదేని వర్గం ఉద్యోగి పైన నిర్దిష్టపరచిన వేతనాల రేట్ల కంటే, అధిక వేతనాల రేట్లను వాస్తవంగా పొందుతున్నట్లయితే అట్టి అధిక వేతనాలను వారికి చెల్లించడం కొనసాగించాలి.

(ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారి ఉత్తర్వు క్రింద, వారి పేరిట)

భన్వర్‌లాల్,
ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి.